
నేటి దినపత్రిక
# సూర్య

## కర్నూలు | నంద్యాల
గురువారం | 26 అక్టోబర్ 2023 పేజీలు 8


చంద్రగ్రహణం కారణంగా
# ఈనెల 28న శ్రీశైలం ఆలయం మూసివేత


శ్రీశైల దేవస్థానం ఈవో డి. పెద్దిరాజు

- 28 మధ్యాహ్నం 3.30 గంటల వరకే భక్తులకు సర్వదర్శనం
- సాయంత్రం 5 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు ఆలయ ద్వారాలు మూసివేత
- 29న ఆలయశుద్ధి, సంప్రోక్షణ, ప్రాతఃకాల పూజల తదుపరి 7 గంటల నుండి దర్శనాలు, ఆర్జిత అభిషేకాలు
- శ్రీశైల దేవస్థానం ఈవో డి. పెద్దిరాజు

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** ఈ నెల 28న పాక్షిక చంద్రగ్రహణం కారణంగా ఆరోజు సాయంత్రం 5 గంటల నుంచి మరుసటి రోజు 29వ తేది ఉదయం 5 గంటలల వరకు శ్రీశైల ఆలయ ద్వారాలను మూసివేయడం జరుగుతుందని ఈవో డి.పెద్దిరాజు బుధవారం తెలిపారు. 29వ తేది ఉదయం 5 గంటలకు ఆలయ ద్వారాలు తెరచి మిగతా 2లో

గంగమ్మ ఒడి చేరిన
# దుర్గమ్మ


దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


గంగమ్మ చెంతకు చేరుతున్న దుర్గమ్మ

- నగరంలో ఘనంగా దుర్గామాత నిమజ్జనం
- పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు
- శోభయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా కలశయాత్ర
- డీజే సౌండ్‌లతో హోరెత్తిన నగర వీధులు
- వర్షాలు కురిసి నగరం సుభిక్షంగా ఉండాలి : రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్
- దేశంలోనే కన్నుల పండుగగా నిమజ్జనోత్సవం : మేయర్ బివై.రామయ్య

7లో



- బన్ని ఉత్సవంలో తీవ్ర విషాదం
- ముగ్గురు మృతి... 8 మందికి తీవ్ర గాయాలు
- మరో 73 మందికి స్వల్ప గాయాలు

2లో



రక్తం చిందించిన
# దేవరగట్టు...


బన్ని ఉత్సవంలో మరణించిన మాల గణేష్ (ఫైల్ ఫొటో)
బళ్లారి కురువ ప్రకాష్
రామాంజనేయులు, (ఫైల్ ఫొటో)
గాయాలైన సులువాయి లక్ష్మి

# సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి

- న్యాయం ఒకవైపు.. అన్యాయం మరోవైపు అంటూ టగ్ ఆఫ్ వార్ కార్యక్రమం చేపట్టిన నేతలు



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును అక్రమ కేసులతో వేధించకుండా సుప్రీంకోర్టు ఆదేశాలివ్వాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా న్యాయం ఒకవైపు.. మిగతా 2లో


వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

మత్తు పదార్థాలు విక్రయించే వారిపై
# కఠిన చర్యలు

- వచ్చే శీతాకాలంలో విద్యార్థులు చలికి బాధపడకూడదు
- అవసరమైన హాస్టళ్లకు దుప్పట్లు సమకూరుస్తాం
- కర్నూలు జిల్లా కలెక్టర్ సృజన

2లో

ఘనంగా గో రక్షణ మహా సంఘం
# ప్రమాణ స్వీకారం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా గో రక్షణ మహా సంఘం ప్రమాణస్వీకారం బుధవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని పార్కు రోడ్డు వద్ద ఉన్న గోశాలలో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కర్నూలు ఎంపీ సంజీవకుమార్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, మేయర్ బి.వై.రామయ్య, మిగతా 2లో


ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

# రక్తం చిందించిన దేవరగట్టు ...



(మొదటిపేజీ తరువాయి)

అక్కడ మల్లయ్య స్వామి చెప్పిన భవిష్యవాణి విని తిరిగి ఉత్సవ విగ్రహాలను కళ్యాణ కట్టకు చేర్చారు. అంతకుముందు ఉత్సవ విగ్రహాలను కళ్యాణ కట్ట దగ్గర పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణ కట్ట దగ్గర ఉన్న చెట్టు ఒక్క సారిగా విరగడంతో దానికింద పడి




ఆస్పరికి చెందిన ఇంటర్ విద్యార్థి మాల గణేష్ తీవ్ర గాయాలయ్యాయి, అలాగే ఆలూరు మండలంలోని మొలగవల్లి కొట్టాలకు చెందిన రామాంజనేయులు కూడా తీవ్రంగా గాయపడి ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ



ప్రమాదానికి గురైన చెట్టు



మరణించారు. అలాగే బళ్ళారికి చెందిన కురువ ప్రకాష్ ఫిట్స్ రావడంతో అతనిని కూడా ఆసుపత్రికి తరలించగా ఆయన కూడా చికిత్స పొందుతూ మరణించారు. అలాగే సులువాయి గ్రామానికి చెందిన లక్ష్మీ తీవ్ర గాయాలతో ఆదోని ఆసుపత్రికి తరలించారు. బన్ని ఉత్సవంలో తీవ్రంగా గాయపడిన ఈశ్వర్, శివ, పెద్దయ్య, జంబన్న, అలం ప్రభు, గర్జప్ప, తేజప్పలకు ఆయా ఆసుపత్రులలో చికిత్స అందించారు. వైద్యులు గణేష్, రామాంజి నేయులకు పోస్టు మార్టం నిర్వహించి కుటుంబసభ్యులు కు మృతదేహాలను అందించారు. మృతుల దేహాల ముందు కుటుంబ సభ్యుల రోదనలతో ఆసుపత్రి ప్రాంగణం అల్లడిపోయింది. ఆస్పరికి చెందిన గణేష్ తల్లిదండ్రులు కు ఒక్కగానొక్క కుమారుడు ఇద్దరు కూతుర్లు. చుట్టుపక్కల వారితో కలిసి బన్ని ఉత్సవాలకు వెళ్లిన కొడుకు శవమై రావడంతో తల్లి, సోదరిలు తీవ్రంగా విలపించారు. అలాగే





రామాంజనేయులుజు ముగ్గరు కుమారులు, ఒక కూతురు. తమ తాతలది నెరనికి గ్రామం కావడంతో



ప్రతి ఏడాదిలాగే గ్రామం తరుపున బన్ని ఉత్సవాలకు వెళ్లిన వారిని చెట్టు రూపంలో మృత్యువు కంబళించింది. మృతుల కుటుంబాలను ప్రభుత్వం



ఆదుకోవాలని ఆయా గ్రామ ప్రజలు కోరారు. మంత్రి సోదరుడు దేవరగట్టు చైర్మన్ ఎం.కొట్టాల కు చెందిన రామాంజనేయులు కుటుంబానికి 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఏది ఏమైనా నాగరికత రోజు రోజుకు పెరుగుతున్నా ఆధునిక యుగంలో కర్రల సమరం పేరుతో భక్తులు రింగు కర్రలతో దాడులు చేసుకోవడం అనగరికమని ఎంతమంది స్వచ్ఛంద సంస్థ సభ్యులు, మానవ హక్కుల సంఘాలు ఎన్నిమార్లు తమ గళాన్ని వినిపించినా రింగు కర్రలను ధరించి బన్ని ఉత్సవంలో భక్తులు పాల్గొనకుండా ఆపడం ఎవరితరం కావడం లేదు. ఇప్పటికైనా ముగ్గరు మృతులను చూసి అయినా వచ్చే బన్ని ఉత్సవంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఆపాలని ప్రజలు కోరుతున్నారు.











## మత్తు పదార్థాలు విక్రయించే వారిపై
# కఠిన చర్యలు



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరై జిల్లా, మండల స్థాయి అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** పాఠశాల పరిసరాల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ నుంచి వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల తనిఖీల్లో భాగంగా సి.బెళగల్ మండలం బురాన్‌దొడ్డి-2 ప్రభుత్వ పాఠశాల పరిధిలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు ఈ నెల 16న తెలిసిందని, అయినా ఈ అంశానికి సంబంధించి చర్యలు తీసుకోవడంలో డీఈవో, ఎంఈవో, పాఠశాల హెచ్‌ఎం అలసత్వం వహించారని కలెక్టర్‌ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పిల్లలు చదివే పాఠశాలల్లో ఇలాగే జరిగితే చూస్తూ ఊరికే ఉంటారా అని కలెక్టర్ డీఈవో, ఎంఈవోలను ఆగ్రహంతో ప్రశ్నించారు. పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరూ బాధ్యులు అని కలెక్టర్‌ప్రశ్నించారు. ఈ అంశంపై కలెక్టర్ జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. సంబంధిత పాఠశాలలో జరుగుతున్న విషయాన్ని ఎస్పీకి వివరించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బీసీ, ఎస్సీ, కేజీబీవీ వసతి గృహాల్లో సరైన దుప్పట్లు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. దుప్పట్లు అవసరం ఉంటే తన దృష్టికి తీసుకవస్తే సమకూరుస్తామన్నారు. రాబోయే చలికాలంలో ఏ ఒక్క విద్యార్థి చలితో బాధపకూడదన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి సదరు క్యాంపులు పూర్తయిన తర్వాత వాలంటీర్, ఏఎన్ఎంలు ఇంటింటికి వెళ్లి ఆరోగ్య శ్రీ యాప్ డౌన్‌లోడ్ చేయించాలన్నారు. గూడూరు, వెల్దుర్తి, మంత్రాలయంలో తక్కువ శాతం డౌన్‌లోడ్ చేసుకున్నారని, ఎక్కువ మందికి యాప్ డౌన్‌లోడ్ చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాంకు సంబంధించి మే 9తేదీ నుంచి ప్రారంభమైన కార్యక్రమంలో భాగంగా అర్జీ ఇచ్చిన ప్రతి ఒక్క అర్జీదారుడిని కార్యాలయానికి పిలిపించి సదరు అర్జీ యొక్క ఎండార్స్‌మెంట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆడుదాం-ఆంధ్రాకు సంబంధించి అన్ని సచివాలయాల పరిధిలో మైదానాల గుర్తింపును సోమవారం నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాసరరెడ్డి, సీపీవో అప్పలకొండ, హౌసింగ్ ఇన్‌చార్జి పీడీ సిద్ధలింగమూర్తి, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి, ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాల్, డీఈవో రంగారెడ్డి, సెట్కూరు సీఈవో రమణ, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం కారణంగా
# ఈనెల 28న శ్రీశైలం ఆలయం మూసివేత

(మొదటిపేజీ తరువాయి)

ఆలయశుద్ధి, సంప్రోక్షణ, ప్రాతఃకాల పూజల తదుపరి 7 గంటల నుండి దర్శనాలు, ఆర్జిత అభిషేకాలు, ఇతర ఆర్జితసేవలు ప్రారంభించబడుతాయన్నారు. కాగా చంద్రగ్రహణం రోజు 28న మధ్యాహ్నం 3.30 గంటల వరకు మాత్రమే భక్తులకు సర్వదర్శనం కల్పించబడుతుందన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 12.30 గంటల వరకు మాత్రమే గర్భాలయ ఆర్జిత అభిషేకాలు నిర్వహించబడు తాయనీ, ఆ రోజున సామూహిక అభిషేకాలు ఉదయం, స్వామివారి స్పర్శదర్శనానికి రూ.500 టికెట్ ఉదయం మాత్రమే అవకాశం కల్పించబడిందన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు నిర్వహించ బడే సామూహిక అభిషేకాలు, స్పర్శదర్శనం నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. గ్రహణం రోజున మధ్యాహ్నం 3.30 గంటల నుండి మంగళవాయిద్యాలు, సుసాంధ్యం, సాయంకాల పూజలు, మహా మంగళ హారతులు అనంతరం 5గంటలకు ఆలయద్వారాలు మూసి వేస్తామన్నారు. గ్రహణం రోజున శ్రీస్వామివార్ల నిత్య కల్యాణం కూడా నిలుపుదల చేయడం జరిగిందిని, ఆలయ ప్రాంగణంలోని పరివార ఆలయ ద్వారాలు, సాక్షిగణపతి, హాటకేశ్వరం - ఫాలధార పంచధార, శిఖరేశ్వరం మొదలైన ఉపాలయాల ద్వారాలు కూడా సాయంత్రం 5 గంటల నుండి మూసి వేయనున్నట్లు పేర్కొన్నారు.

**మధ్యాహ్నం వరకే అన్నప్రసాద వితరణ**

గ్రహణం కారణంగా ఈనెల 28న భక్తులకు అన్నప్రసాద వితరణ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకే నిర్వహిస్తామని, రాత్రి అల్పాహార వితరణ కూడా నిలుపుదల చేస్తున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు.

# సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

అన్యాయం మరోవైపు ఫ్లెక్సీలు కట్టుకొని టగ్ ఆఫ్ వార్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టి.జి భరత్ తో పాటు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నేతలు పాల్గొన్నారు. నేతలంతా న్యాయం, అన్యాయం ఫ్లెక్సీలు తాడుకు కట్టుకొని లాగుతూ నిరసన తెలిపారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అన్యాయంగా అరెస్టు చేసి జైలులో పెట్టారన్నారు. సుప్రీంకోర్టులో చంద్రబాబు వేసిన క్వాష్ పిటిషన్ ద్వారా న్యాయం జరుగుతుందని అనుకుంటున్నట్లు చెప్పారు. ఈ కేసులో క్వాష్ పిటిషన్ ద్వారా న్యాయం జరిగినప్పటికీ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు ప్రజల్లో ఉండకుండా అన్యాయంగా చాలా కేసులు పెట్టి జైలులో పెట్టొచ్చన్నారు. అందుకే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి వేధించకుండా.. ఆయనకు ఉపశమనం ఇచ్చేలా సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వాలన్నారు. రాజుల యుగంలాంటి నేటి పరిస్థితుల్లో ఇద్దరు రాజులు తలుచుకుంటేనే ఏమైనా జరుగుతుందన్నారు. రాష్ట్రం, కేంద్రంలో ఉన్న రాజులు అనుకున్నప్పుడే చంద్రబాబు బయటకు వస్తారన్నారు. అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చంద్రబాబు విషయంలో ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందన్నారు. ప్రజలంతా చంద్రబాబువైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాగరాజు యాదవ్, పరమేశ్, సోమిశెట్టి నవీన్, జూటూరు రవి, అబ్బాస్, సత్రం రామక్రిష్ణుడు, గున్నామార్క్, తిమ్మోజీ, రాజ్ కుమార్, సుంకన్న, రామాంజనేయులు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గో రక్షణ మహా సంఘం
# ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

కార్పొరేటర్లు, కో-ఆప్షన్ మెంబర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ గోవులను రక్షించి గోశాలల అభివృద్ధికి కృషి చేయాలని నూతన పాలక మండలి సభ్యులను కోరారు. గోశాలల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలన్నారు.

# సంబరానికి వెళ్ళి మృత్యువు ఒడిలోకి..

- ఒకే ఒక్కడు కన్నుమూత
- కన్న తల్లికి కడుపుకోత
- బన్ని ఉత్సవంలో విద్యార్థి మృతి
- శోకసంద్రంలో తల్లిదండ్రులు


మృతి చెందిన విద్యార్థి

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** దసరా పండుగ సందర్భంగా మృత్యువు ఒడిలోకి చేరుతానని అనుకోలేని విద్యార్థి. పండుగ సెలవులు రావడంతో సొంత ఊరికి దసరా వేడుకలకు వచ్చి కుటుంబ సభ్యులతో పండుగ వేడుకలను ఆనందంగా గడిపాడు. ఈ ఆనందం ఒక రోజుతోనే ముగిసింది. బన్ని ఉత్సవంలో సంబరాన్ని చూడడానికి వెళ్ళి చెట్టుకింద ఉంటే రక్షణగా ఉంటానని భావించిన విద్యార్థికి చెట్టు రూపంలో మృత్యువు వస్తుందని ఊహించలేదు. దేవరగట్టుకెళ్ళి విద్యార్థి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆస్పరి గ్రామానికి చెందిన హుసేని, సుజాత దంపతుల కుమారుడు గణేష్(18) అనే విద్యార్థి సి.బెళగల్ గురుకుల పాఠశాలలో ఇంటర్ బైపిసి సెకండీయర్ చదువుతున్నాడు. కళాశాలకు దసరా సెలవులు ఇవ్వడంతో పండుగకు తన సొంత ఊరికి వచ్చి కుటుంబ సభ్యులతో, చిన్ననాటి మిత్రులతో, స్నేహితులతో కలిసి మెలిసి పండుగ వేడుకలు సంతోషంగా జరిపాడు గణేష్. మంగళవారం రాత్రి హొళగుంద మండలం దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి బన్ని సంబరాన్ని తిలకించడానికి తన మిత్రులతో వెళ్లాడు. చెట్టుకింద అయితే బాగుంటుందని భావించి చెట్టుకింద చేరారు. చెట్టును చాలామంది ఎక్కి కొమ్మ మీద కూర్చోన్నారు. బరువు ఎక్కువై చెట్టు కొమ్మ విరిగి కిందకు పడింది. కింద ఉన్న గణేష్‌పై కొమ్మ, మనుషులు పడడంతో ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు. ఎంతో అల్లారి ముద్దుగా పెంచుకున్న కుమారుడు మృతి చెందడంతో కన్నతల్లికి కడుపుకోత మిగిల్చిపోయావా కొడుకా అని తల్లిదండ్రుల రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి. బాగా చదివి ప్రయోజకుడై కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉంటావనుకుంటే దిక్కులేని అనాధలుగా మమ్ముల్ని చేశావా దేవుడా అని కుటుంబ సభ్యుల రోదన వర్ణతీతం. ఆస్పరిలో విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకొన్న ప్రజలు శోకసముద్రానికి లోనయ్యారు. విద్యార్థి మృతి చెందిన విషయం కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంకు తెలియజేయగా, మంత్రి ఫోన్‌లో మాట్లాడుతూ, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి సహాయసహాకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రైవేటు ఆసుపత్రిలో నర్సు ఆత్మహత్య

- ప్రైవేటు ఆసుపత్రిలో నర్సు ఆత్మహత్య పై అనుమానాలు
- బాధితులతో చర్చలు జరుపుతున్న ఆసుపత్రి యాజమాన్యం..?
- పోలీసులు రాకముందే మృతదేహం తరలింపు..?
- సిసి ఫుటేజీలే కీలకం
- కేసు నమోదు చేసిన పోలీసులు


మృతి చెందిన నర్సు అజిరాబి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జోహ హాస్పటల్లో నర్సుగా పనిచే స్తున్న మృతురాలు అజిరాబి(30) హాస్పిటల్లోనే ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన పలు అనుమానాలకు దారితీస్తుంది. వివరాల్లోకి మృతురాలు మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఓపి రూములోకి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ఆత్మహత్యపైపలుఅనుమానాలకు తావిస్తుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి భర్త బాష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలు ఆత్మహత్య చేసుకుంటే హాస్పటల్ యాజమాన్యం ప్రభుత్వం ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలుస్తోంది. ప్రత్యేకమైన వైద్య సదుపాయం ఉందంటూ మైకుల్లో, కరపత్రాలతో, పోస్టర్లతో ప్రచారం చేసుకునేది కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకేనా అంటు ప్రజలు చర్చించుకుంటున్నారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న హాస్పటల్ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వకుండానే ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ప్రజలు చర్చించుకుంటుండడంతో పోలీసులు ఆదిశగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అన్ని సౌకర్యాలు ఉన్న హాస్పటల్లో ఉన్న డాక్టర్ మృతురాలు ప్రాణం ఉందో లేదో తెలుసుకునే ప్రయత్నం చేస్తే ప్రభుత్వ ఆసుపత్రికి ఆ మృతదేహాన్ని ఎందుకు తరలించారో తెలియాల్సి ఉంది.ఇదిలా ఉంటే హాస్పటల్ యాజమాన్యం బాధితుల తరుపున వచ్చిన వారితో బేరసారాలు ఆడినట్లు తెలుస్తోంది. ఆత్మహత్య కేసులో సిసి కెమెరాలే కీలకంగా మారుతున్నాయి. సిసి కెమెరాలను పరిశీలిస్తే నిజా నిజాలు తెలిసే అవకాశంఉన్నట్లుప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా మహిళ ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

# భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య


చంద్రశేఖర్ (ఫైల్ పోటో )

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని చింతలచెరువు గ్రామానికి చెందిన యువకుడు చంద్ర శేఖర్ (29) భార్య సుజాత పుట్టింటికి వెళ్లి కాపురానికి రాలేదని మనస్తాపంతో పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడని ఎస్సై రమణయ్య బుధవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు చింతలచెరువు గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌కు, కొలిమిగుండ్ల మండలం కోటపాడుకు చెందిన సుజాతకు 8ఏళ్ల క్రితం పెళ్ళి అయ్యింది . వీరికి కుమార్తె సంతానం కలదు. గత కొన్ని నెలల క్రితం భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు వచ్చి భార్య సుజాత పుట్టింటికి వెళ్లిపోయింది. రెండు నెలల నుంచి భార్య కాపురానికి రాలేదని మనస్తాపానికి గురైన చంద్ర ఈనెల 24వ తేదీ సాయంత్రం పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబీకులు ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక మృతి చెందాడు. మృతుడి తల్లి పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

# దొంగతనాలపై పోలీసులు నిఘా

– దొంగలపై డేగ కన్ను – రాత్రి–పగలు పర్యవేక్షణ


అర్థరాత్రి గల్లీలో తిరుగుతున్న యస్ఐ

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో దొంగతనాలు రోజు రోజుకు పెరుగుతుండడంతో పోలీసులు దొంగలపై గట్టి నిఘా పెట్టినట్లు తెలుస్తుంది. గతవారం రోజల నుండి వరుసగా దొంగతనాలు జరగడంపై ప్రజలు ఆందోళనలకు గురవుతున్నారు. దీనికితోడు ఒకేరోజు మూడు ఇళ్ళల్లో దొంగతనం జరుగుతుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దీనితో పోలీసులు దొంగలను ఎలాగైనా పట్టుకోవాలని రాత్రి,పగలు సిఐ ఎర్రిషావలి ఆదేశాల మేరకు యస్ఐ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. రాత్రైతే యస్ఐతోపాటు సిబ్బంది ప్రతి కాలనీలో తనిఖీలు చేస్తూ దొంగతనాలపై డేగకన్ను పెట్టడం జరిగింది. దీనితోపాటు దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక టీంను కూడా పర్యవేక్షణ చేయిస్తున్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు దొంగతనాలు కొంతవరకు ఆగినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. అలాగే పోలీసులు రాత్రి తిరిగే అనుమానితులపైతనిఖీలు చేస్తూ నిఘాపెట్టడంతో పోలీసుల పనితీరుపై ప్రజలు చర్చించుకుంటున్నారు.

### కరెంటు తీగలు అంటుకొని

# ఇల్లు, షాపు దగ్ధం

**పాములపాడు,మేజర్ న్యూస్ :**

నంద్యాల జిల్లా పాములపాడు మండలం మిట్టకందల గ్రామంలో నివాసముంటున్న ఎస్. మహమ్మద్ రఫీ ఇల్లు సాయంత్రం 6 గంటల సమయంలో ఇంట్లో ఉన్న కరెంటు తీగలు అంటుకోవడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.ఈ సంఘటనలో ఆస్తి నష్టం రెండు లక్షలు వరకు జరిగిందని బాధితుడు తెలిపాడు.స్థానిక ఎమ్మెల్యే ,ప్రభుత్వం వారు స్పందించి వారికి తగిన ఆర్థిక సాయం అందించగలరని బాధితులు కోరుకుంటున్నామన్నారు.




# నాలుగు లారీలు..ఒక కారు ఢీ..తప్పిన ప్రాణనష్టం


ప్రమాదానికి గురైన లారీలు, కారు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామ స్టేజి వద్ద 44వ నెంబర్ జాతీయ రహదారిపై బుధవారం ఒక లారి పంక్చర్ అయింది. అయితే వెనుకాల వస్తున్న మరో లారి ఎదురుగా ఉన్న లారీని గమనించకుండా లారీడ్రైవర్ ఆగి ఉన్న లారీని ఢీకొన్నాడు. ఇదిఇలా ఉంటే ఈ రెండు లారీలు ప్రమాదానికి గురైన మరికొద్దిసేపటికే మరొక్క లారీతో పాటు ఒక ట్రక్కు కూడా ఒకదానికొకటి ఢీకొన్నాయి. అయితే ఈ ప్రమాదంలో ఒక కారు కూడా ప్రమాదానికి గురైంది. దీంతో నాలుగు లారీలు, ఒక కారు ప్రమాదానికి గురైయ్యాయి. ఈ ప్రమాదంలో స్వల్పగాయాలు తప్పా, మరే ఇతర రక్తగాయాలు ఎవ్వరికి కాలేదు. ఇంతటి ప్రమాదం చోటుచేసుకున్నప్పటికి ఎటువంటి ప్రాణనష్టం జరగగపోవడంతోపోలీసులు, ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. స్వల్పగాయాలైన వారిని ప్యాపిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నాటుసారా దుకాణాలపై పోలీసుల దాడులు

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** సూర్య దినపత్రికలో బుధవారం ప్రచురితమైన నాటుసారా కేరాఫ్ అడ్రస్ చౌట్కూర్ అనే కథనానికి మిడ్తూరు మండల పోలీసులు స్పందించారు. ఎస్సై జగన్మోహన్ చౌట్కూరు గ్రామంలోని నాటుసారా దుకాణాలపై దాడులు నిర్వహించి స్వాములు అనే వ్యక్తి నుంచి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. బెల్ట్ షాపులు, పేకాట, మట్కా, నాటు సారా, తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తుంటే సమాచారం ఇవ్వాలని ప్రజలు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతానని ఎస్సై తెలిపారు.

# వ్యక్తి అదృశ్యం


లింగమయ్య

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** వెల్దుర్తి మండలం రామళ్ళకోట గ్రామానికి చెందిన నడిపి లింగమయ్య అనే వ్యక్తి కర్నూలు ప్రభుత్వాసుపత్రికి అదృశ్యమైనట్లు 3వ పట్టణ సీఐ మురళీధర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 20వతేదీన నడిపి లింగమయ్య ఆరోగ్యం బాగోలేకపోవడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. 21న భార్య నీళ్లు తెచ్చుందుకు బయటకు వెళ్లి వచ్చి చూసేసరికి లింగమయ్య కనిపించకపోడంతోచుట్టు పక్కల విచారించారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో బుధవారం లింగమయ్య కుమారుడు ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఎవరికైనా ఈ వ్యక్తి కనిపిస్తే 3వ పట్టణ పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం


స్వాధీనం చేసుకున్న మద్యంతో ఎస్.ఐ

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకొంది. ఎస్.ఐ కిరణ్ బాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోసిగి మండలం దొడ్డిబెళగల్ గ్రామానికి చెందిన ఈడిగ మంజునాథ్ గౌడు కర్ణాటక నుంచి అక్రమంగా కర్ణాటక మద్యాన్ని 344 ఒరిజినల్ ఛాయస్, 90ఎంఎల్ టెట్రాప్యాకెట్లను ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా, సమాచారం అందుకున్న పోలీసులు అతనిపై దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


మృతి చెందిన వ్యక్తి

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో ఐచర్ లారీని మోటారుసైకిల్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకొంది. మంత్రాలయం ఎస్.ఐ వేణుగోపాల్‌రాజ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మిగనూరు గ్రామానికి చెందిన తెలుగు మోహన్ రాంపురం గ్రామంలో పనినిమిత్తం వెళ్ళి తిరిగి మోటారు సైకిల్‌పై ఎమ్మిగనూరుకు బయల్దేరారు. కల్లుదేవకుంట గ్రామ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో మోహన్ తలకు ముఖం భాగాన బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న మంత్రాలయం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మోహన్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సూర్య
గురువారం 26 అక్టోబరు 2023

# వైయస్సార్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా


జిల్లా మహిళా అధ్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**పార్టీ పెద్దలకు రుణపడి ఉంటా ..కప్పట్రాళ్ల బొజ్జమ్మ**

**దేవనకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో వైయస్సార్ పార్టీ బలోపేతానికి జిల్లా పార్టీ పెద్దల సహకారంతో తన వంతుగా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన వైయస్సార్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు. బుదవారం ఆమె తన స్వగ్రామం జిల్లుడుబుడకల గ్రామంలో తన భర్త రామచంద్రనాయుడుతో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాపై నమ్మకంతో పార్టీలో చేరిన అనతికాలంలోనే జిల్లా మహిళా విబాగం అధ్యక్షురాలిగా నియమించడం జరిగింది. కాబట్టి ముఖ్యమంత్రి ఆశయాలను వమ్ము చేయకుండా జిల్లాలో పార్టీ పెద్దల సహకారంతో పార్టీలో వర్గ విభేధాలు లేకుండా అందరినీ కలుపుకొని వెళుతూ రానున్న ఎన్నికలలో జిల్లాలో మరోసారి వైయస్సార్ పార్టీ అన్ని స్థానాలలో విజయభేరి మోగించేలా తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. నాకు మహిళా అధ్యక్షురాలిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరియు సహకరించిన పార్టీ జిల్లా పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడెసాహెబ్, సురేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన పూజలో పాల్గొన్న గౌరు వెంకటరెడ్డి


పూజలు నిర్వహిస్తున్న గౌరు వెంకటరెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గమ్మ అమ్మవారి నిమజ్జన పూజా కార్యక్రమాలు బుధవారం జరిగాయి. ఈ పూజా కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయుడు, సుబ్బారెడ్డి, ఖాజామియా, సర్కార్, జాకీర్‌బాష, షేరు, షఫి, జనసేన పార్టీ యువకులు సాయి, శ్రీధర్ పాల్గొన్నారు.

# కోలాహలం నడుమ వసంతోత్సవం


వసంతోత్సవంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** దేవి శరన్నవరాత్రులలో భాగంగా పట్టణంలోని అమ్మవారిశాల నందు వెలసిన శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారిని పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు రాజా మురళీకృష్ణ ఆధ్వర్యంలో తొమ్మిదిరోజులపాటు వివిధ రూపాలలో అమ్మవారిని అలంకరించి భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేశారు. బుధవారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాజా మురళీకృష్ణ అధ్యక్షతన దసరా సంబరాలు ముగియడంతో పట్టణ ఆర్యవైశ్యులందరూ చివరిరోజు వసంతోత్సవాన్ని నిర్వహించుకున్నారు. పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా తిరిగి రంగులు చల్లుకుంటూ వసంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు జొన్నలగడ్డ హరి, బైసాని సురేష్, ఇస్కాల మురళీ, గిరి, శేషఫణి, ఆటోమొబైల్స్‌గిరి, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# అండగా ఉంటాం.. అధైర్య పడవద్దు

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గడివేముల మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో మంగళవారం ట్రాక్టర్ లోటావేటర్ కిందపడి బాలుడు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అధైర్యపడవద్దని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కరిమెద్దెల గ్రామంలో బీరప్ప ఆలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అపోలో కంపెనీకి చెందిన టైర్ల షాపును ఎస్ఎస్ఆర్ ఎంటర్‌ప్రైజెస్ సాయి ఆధ్వర్యంలో గడివేములలో గౌరు చరితారెడ్డి షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు దేశం సత్యనారాయణరెడ్డి, దేశం నరేంద్రారెడ్డి, రమణారెడ్డి, పంట దిలీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కరువు సహాయ చర్యలు చేపట్టాలి

**– ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య**

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** కరువు సహాయక చర్యలు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక చదువుల రామయ్య భవన్‌లో ఏపి రైతు సంఘం సమావేశం అధ్యక్షులు కారన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ, ఈ ఏడాది ఖరీఫ్‌లో సరైన వర్షాలు లేకపోవండంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పంట నష్టాన్ని అంఛనా వేసి ఎకరాకు రూ.40వేలు పంటనష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 29న తుగ్గలి మండల పరిధిలోని పెండేకల్ ఆర్.ఎస్‌లో ఆం.ప్ర. రైతు సంఘం పత్తికొండ నియోజకవర్గ మహాసభల కరపత్రాలను రామచంద్రయ్య చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మాజీ జల్లా కార్యదర్శి భీమలింగప్ప, ఏపి రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్ద ఈరన్న, సీపీఐ తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, నాయకులు ఉమాపతి, మాదన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అభివృద్ధిని వివరించండి..ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

**కృష్ణగిరి మేజర్‌న్యూస్ :** ఈ నాల్గున్నర ఏళ్లలో చేపట్టిన అభివృద్ధిని, సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించాల్సిం దిగా పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. మండల కేంద్రమైన కృష్ణగిరి గ్రామం లో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఈ నాల్గున్నర సంవత్సరాలలో జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి గూర్చి ప్రజలకు వివరించాల్సింది గా కోరారు. కృష్ణగిరి ఎమ్పీపి డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జడ్పీటిసి సభ్యురాలు కేఇ సుభాషిణిల ఆధ్యర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పాల్గోని వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం పై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో కృష్ణగిరి సోసైటి చైర్మన్ కంబాలపాడు డి. బ్రహ్మనందరెడ్డి, పత్తికొండ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు మాదవరావు, యూత్ కన్వీనర్ ఆర్.లక్ష్మికాంతరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు నక్కశాలు, ఎమ్పీటిసీ సభ్యురాలు మహాలక్ష్మీ, గృహసారధులు, ఎమ్పీటిసీ సభ్యులు, సర్పంచులు, వాలంటీర్లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ఇంకా పలువురు పాల్గోన్నారు.



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోడౌన్ ఆకస్మీక తనిఖీ


రిజిష్టర్‌లో సంతకం చేస్తున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమస్థాయి పరిశీలనను జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆకస్మికంగా పరిశీలించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో ఈవీఎంల భద్రత గోడౌన్‌లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమస్థాయి పరిశీలనను ఆకస్మికంగా తనిఖీ చేశారు కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్ వీవీ ప్యాట్లకు సంబంధించి పరిశీలన కార్యక్రమం బెల్ ఇంజనీర్లు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది సహకారంతో లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. జిల్లాకు వ చ్చి ప్రస్తుతం గోడౌన్‌లో నిల్వ ఉన్న 3003 కంట్రోల్ యూనిట్లు, 5129 బ్యాలెట్ యూనిట్లు, 4922వీవీ ప్యాట్ల ప్రథమస్థాయి పరిశీలన ఇప్పటి వరకు పూర్తయిందని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి కలెక్టర్‌కు వివరించారు. ఇంకా 1355 కంట్రోల్ యూనిట్లు, 1960 బ్యాలెట్ యూనిట్లు, 1960 ప్యాట్ల ప్రథమస్థాయి పరిశీలన ప్రక్రియను వచ్చేనెల 19వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేదా..!

**దేవనకొండ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన దేవనకొండ నందు ఉన్న ప్రభుత్వం ఆస్తులకు కనీస రక్షణ లేదా అని టిడిపి మండల నాయకులు అన్నారు. బుదవారం స్థానిక టిడిపి కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ పండుగ సెలవులను దృష్టిలో ఉంచుకొని మండల అధుకారులు లేని సమయంలో స్థానిక వైకాపా నాయకులు పాత డియస్టీ హాస్టల్ భవణాన్ని ధ్వంసం చేసి కావాల్సిన వస్తువులను అమ్ముకునేందుకు సిద్ధమయ్యారంటే వైకాపా నాయకులు పరిస్థితి ఎంతకు దిగజారిందో మండల ప్రజలు, అధికారులు గుర్తించాలన్నారు. విధ్యార్థులకు మెరుగైన వసతులు కల్పించలేక గతంలో ఉన్న హాస్టల్ భవణాన్ని మూసివేన అధికారులు ప్రస్తుతం ఉన్న భవణాలకు రక్షణ కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. హాస్టల్ భవణం చుట్టూ మండల స్థాయి అధికారులు ఉన్నప్పటికీ అక్కడ జరుగుతున్న పరిస్థితులను పట్టించుకోవడం లేదని మండి పడ్డారు. ఇప్పటికైనా సంభంధిత అధికారులు బాద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, బడిగింజల రంగన్న, యంపిటిసి తిమ్మప్ప, రాజశేఖర్ గౌడ్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

# దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

**– ఈ ఏడాది దసరా పర్వదిన ఆదాయం రూ.39.73 లక్షలు**

**– ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మెన్ కొమ్మ మహేశ్వర్‌రెడ్డి**

**మహానంది, మేజర్‌న్యూస్ :**

దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ఆహ్లాదకర వాతావరణంలో భక్తులు దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మెన్ కొమ్మ మహేశ్వర్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం మహానంది దేవస్థానం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది దసరా ఉత్సవాలు దిగ్విజయంగా పూర్తి చేశామని అన్నారు. గత ఏడాది రూ.29,59,475లు రాగా ఈ ఏడాది రూ.39,73,575లు రాగా గత ఏడాది కంటే రూ.10,14,100లు ఆదాయం లభించిందని అన్నారు. భక్తుల ఆదరణ బాగా పెరిగిందని అన్నారు. ఆలయంలో అభివృద్ధి పనులను చేస్తున్నామని దాతలు సహకరించాలని కోరారు. తాము అధికారులుగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఆలయంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ప్రధానంగా శివరాత్రి, కార్తీక మాసంలో వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు స్థలాలు కేటాయించి భక్తుల నుంచి మన్ననలు పొందామని అన్నారు. అన్నదానంలో 200 నుంచి 300 మందికి అన్నప్రసాద వితరణ చేస్తున్నామని అన్నారు. కేవలం రూ.65 లక్షలు ఉన్న బ్యాంక్ బ్యాలెన్స్‌ను నేడు రూ.10 కోట్ల డిపాజిట్ చేశామని అన్నారు. హుండీ ఆదాయం రూ.1.25 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు రాబడి పెంచగలిగామని అన్నారు. ఇవ న్నీ అవినీతి రహిత పాలనతో సాధ్యమైందని అన్నారు. అలాగే దాతలతో మూడు వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయించామని అన్నారు. త్వరలోనే 25 మరుగుదొడ్లను జెఎస్‌డబ్ల్యూ వారి సహకారంతో రూ.40 లక్షలతో ప్రారంభిస్తున్నామని అన్నారు. రూ.80 లక్షల సిజిఎఫ్ నిధులతో పుష్కరిణిల మరమ్మత్తులు చేపట్టామని అన్నారు. ఆలయంలో ఎక్కడా ఐరన్ లేకుండా అధునాతన ఇత్తడితో సుందరీకరణ పనులు చేపడుతున్నామని అన్నారు. మహిళా భక్తుల సౌకర్యార్థం వస్త్రాలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. సామాన్య భక్తుడికి సైతం స్వామి వార్ల నిజరూప దర్శనాన్ని కల్పిస్తున్నామని అన్నారు. త్వరలోనే షూట్‌రూమ్‌లు నిర్మాణం చేపడుతున్నామని దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు. ఆలయంలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటూ ఆలయాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకొస్తున్నామని అన్నారు. ఆలయంలోని నవ దుర్గల, నవ వినాయకుల విగ్రహాలకు త్వరలోనే రంగులు తీర్చిదిద్దుతామని అన్నారు. త్వరలో కుంభాభిషేకాన్ని ఏర్పాటు చేసేందుకు పండితులతో చర్చిస్తున్నామని జనవరి మాసంలో చేసేందుకు సన్నద్ధాలు చేస్తున్నామని అన్నారు. ఆలయం ముందు భాగంలో ఉన్న అమ్మవారి విగ్రహం తొలగింపు లేదా మరమ్మత్తులు చేసేందుకు దేవాదాయ శాఖ వారితో చర్చిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, హనుమంతుశర్మ, పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


దేవస్థానం కార్యాలయంలో మాట్లాడుతున్న ఈఓ

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని కరీంబాగ్ కాలనీకి చెందిన సూర్య విలేకరి గుమ్మడి వెంకట ఆంజనేయ నరసింహా రెడ్డి గుమ్మడి లక్ష్మీ తులసి కుమార్తె గుమ్మడి హేమంతి రాజశేఖర్ రెడ్డీల వివాహం పట్టణంలోని జి.ఎం.ఆర్ ఫంక్షన్‌హాల్ నందు బుధవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి బనగాన పల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి హాజరయ్యారు. వారు ఫంక్షన్ హాల్‌కు చేరుకోగానే నరసింహా రెడ్డి కుటుంబ సభ్యులు వారికి సాదర స్వాగతం పలికారు. అనంతరం నూతన వధూవరులను బీసీ రాజారెడ్డి ఆశీర్వదించారు.


నూతన వధూవరులతో మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

# ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం.. పత్తికొండ ఎమ్మెల్యే



**కృష్ణగిరి, మేజర్‌న్యూస్ :**
ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. మండల పరిధిలోని ఎరకలచేరువు గ్రామంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు వైద్య సిబ్బంది గ్రామాలకే వచ్చి అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామన్నారు. ప్రాథమిక వైద్య పరీక్షలు అనంతరం అవసరమైతే ఆరోగ్యశ్రీ కింద ఆసుపత్రులకు తీసుకవెళ్లి వైద్యం అందిస్తారన్నారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా సేవలు అందించాల్సిందిగా ఆమె వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీపి డాక్టర్ వెంకట్రామిరెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు కేఇ సుభాషిణి, నాయకులు కె.ప్రహ్లద, పరుశరాముడు, వైద్య సిబ్బంది,సచివాలయ సిబ్బంది, ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేషనల్ ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన దీక్ష జూనియర్ కళాశాల విద్యార్థి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** అండర్ 19 నేషనల్ ఫుట్ బాల్ టోర్నీకి జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్ర జట్టుకు దీక్ష జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ ఎంపీసీ చదువుతున్న బోయ అభి ఎంపికయ్యారు. కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి జాతీయస్థాయిలో నేషనల్ ఫుట్ బాల్ టోర్నీ పోటీలకు ఎంపికైన యస్. బి.అభిని ప్రత్యేకంగా అభినందించారు, ఇది ఎమ్మిగనూరు మండలానికే గర్వకారణం అని తెలిపారు.ఈ నేషనల్ ఫుట్‌బాల్ పోటీలకుఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం నుంచి 21 మంది ఎంపికైతే కర్నూలు జిల్లా నుంచి దీక్ష జూనియర్ కళాశాల విద్యార్థి యస్ బి.అభికి చోటుదక్కింది. జమ్ము కాశ్మీర్ రాష్ట్రం లోని శ్రీనగర్ లో జరగనున్న 67వ నేషనల్ ఫుట్ బాల్ టోర్నీ ఈ నెల 31 నుండి నవంబర్ 4వరకు జరుగుతాయన్నారు. ఈ నేషనల్ ఫుట్ బాల్ పోటీలకుఎంపికైన యస్. బి. అభికి కళాశాల యాజమాన్యం సీఈఓ తిరుమలరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే కావాల్సిన కొత్త బూట్లు, జెర్సీ అందించారు. కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.


ఎంపికైన విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేస్తున్న సీఈఓ తిరుమల రెడ్డి

# గొర్విమానుపల్లె గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం



**కొలిమిగుండ్ల,మేజర్ న్యూస్ :** బనగానపల్లె నియోజకవర్గంలోని కొలిమిగుండ్ల మండలం గొర్విమానుపల్లె గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బనగానపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి హాజరైయ్యారు.ముందుగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గొర్విమాను పల్లె గ్రామ ప్రజలు కార్యకర్తలు అడుగడుగునా పెద్ద ఎత్తున హారతులు పట్టి గజమాలతో సత్కరించి ఆహ్వానం పలికారు.అనంతరం ఎమ్మెల్యే గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే కాటసాని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపి రెడ్డి మాట్లాడుతూ,2024 ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.జగనన్నప్రభుత్వంలోలబ్ధి పొందిన పథకాలను వివరించారు. గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రజలతో స్వయంగా తెలుసుకుంటూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, బనగానపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు బి.వి జగన్, అప్పల అమర్నాథ్, ఎంపిటిసి పులి ప్రకాష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బోయ రామాంజనేయులు, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, సుదర్శన్ రెడ్డి, పెద్ద మల్లయ్య, తోటపూరు పుల్లయ్య, రామదాసు శ్రీరాములు, మైరెడ్డి నరసింహుడు, రామదాసు మహేష్, తుడుము సూర్యుడు తుడుము సోమయ్య, గురన్న, గిరి ,మోహన్ వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# 29న జరిగే కెవిపిఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగం – మనోవాదంపై ఈనెల 29న జరిగే కెవిపిఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీనివాస్ భవన్ వద్ద సీఐటీయు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో మతోన్మాదాన్ని నెత్తికెత్తుకున్న పాలకుల కారణంగా రాజ్యాంగపు హక్కులు రోజు రోజుకు అపహాస్యం చేస్తున్నారన్నారు. రాజ్యాంగం కారణంగా సమాజంలో అందరికి సమానహక్కులు ఇవ్వబడ్డాయని,కుల,మత,ప్రాంతీయ చిచ్చును రాజేస్తూ, పాలకులు చేస్తున్న తప్పుకు వ్యవస్థను కారణం చేస్తూ, మనుషుల మధ్య నిప్పు చేలరేగుస్తున్నారన్నారు. ఈనెల 29న ఎమ్మిగనూరు లోని తేరుబజారులో పద్మశాలి కమ్యూనిటీ హాలులో జిల్లా స్థాయి సదస్సుకు ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు తిక్కప్ప, జిల్లా సహాయ కార్యదర్శి చిన్న మారయ్య, డప్ కళాకారుల సంఘం మండల అధ్యక్షులు లక్ష్మన్న, కెవిపిఎస్ మండల నాయకులు తాయన్న,తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

# పేద ప్రజల ఆరోగ్యమే జగనన్న సురక్ష

**– ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ**

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి మరియు సహకార సొసైటి చైర్మెన్ నాగతులసిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు చేరువ కావడానికి అనేక పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాజాగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఎంపీడీఓ జివిఎస్ రెడ్డి అధ్యక్షతన తలముడిపి పిహెచ్‌సి వైద్యులు డా.శివకుమార్ గౌడు, డా.తిరుపతిలు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేక విభాగాలకు చెందిన వైద్యులు వైద్యం చేసి మందులను పంపిణీ చేశారు. 771 మందికి పైగా వైద్య సేవలు సద్వినియయోగం చేసుకున్నారు. మిడ్తూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయా విభాగాలలో నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉంటారని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు జయలక్ష్మమ్మ, ఉప సర్పంచు తువ్వా లోకేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ దేవమ్మ, వైసీపీ యూత్ విభాగం ప్రెసిడెంట్ రవి, వైద్యులు డా.రంగస్వామి, డా.పి.రాజు, సిడిపిఓ కోటేశ్వరమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుక, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

# క్రీడలతోనే శారీరక ధృడత్వం..

**నంద్యాల జిల్లా టిడిపి బీసీసెల్ అధ్యక్షులు ప్రజవైద్యశాల మల్లికార్జున**


విజేతకు ట్రోఫిని అందిస్తున్న మల్లికార్జున, టిడిపి నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** క్రీడలతోనే శారీరక ధృఢత్వం సాధ్యపడుతుందని నంద్యాల జిల్లా టిడిపి బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లికార్జున అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని పట్టణ సమీపంలోని మిర్చి గ్రౌండ్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భగా బుధవారం బహుమతుల ప్రధానానికి ప్రజావైద్యశాల మల్లికార్జున ముఖ్య అతిధిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. వారం రోజులపాటు జరిగిన క్రికెట్ టోర్నమెంట్ మొత్తం 38 జట్లు పాల్గొనగా అందులో డోన్ పట్టణానికి చెందిన మధుకృష్ణ జట్టు మొదటి బహుమతిని గెలుపొందగా, నిర్వహకులు ప్రజావైద్యశాల మల్లికార్జున చేతుల మీదుగా విజేతలకు ట్రోఫి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాలరాజు, టిఆర్.నగర్ టైలర్ ఖాజా, జిలేబి ధనున, హుమాయున్ తదితరులు పాల్గొన్నారు.

# వసంతోత్సవంతో ముగిసిన దసరా నవరాత్రి ఉత్సవాలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** దసరా నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఉదయం జరిగిన వసంతోత్సవాలతో ఘనంగా ముగిశాయి. శ్రీ కాళికా మాత ఆలయ కమిటీ అధ్యక్షులు శిల్పి దురుగడ్డ రవీంద్రాచార్యులు ఆధ్వర్యంలో ఈనెల 15 నుండి 24వ తేదీ వరకు దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ప్రతిరోజు శ్రీ కాళికామాత అమ్మవారికి కాళికామాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారికి రకరకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసినందుకు పోలీసు అధికా రులకు, మున్సిపాలిటీ అధికారు లకు, పత్రికా విలేకరులకు కాళికామాత ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలిపారు.


వసంతోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

# షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన టీడీపీ ఇన్‌చార్జీ

**కౌతాళం, మేజర్‌న్యూస్ :** టీడీపీ పార్టీ మంత్రాలయం నియోజకవర్గ ఆర్ఎంపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డా.రాజానంద్ నూతనంగా ప్రారంభమైన షాపింగ్ కాంప్లెక్స్‌ను బుధవారం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పరిశీలించారు. ఈ మేరకు ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు యొక్క యోగక్షేమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు క్లస్టర్ ఇన్‌చార్జి అల్లూరి వెంకటపతి రాజు, టీడీపీ జిల్లా కార్యదర్శి మరియు క్లస్టర్ ఇన్‌చార్జి కొట్రేష్‌గౌడ్, టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు టిప్పుసుల్తాన్, దమ్ములదిన్నె రమేష్‌గౌడ్‌లు వారికి శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించారు.



సూర్య

గురువారం | 26 అక్టోబర్ 2023



మహానంది ఆలయ దృశ్యం

## ఈనెల 28న ఆలయం మూసివేత

**మహానంది, మేజర్‌న్యూస్ :** ఈ నెల 28న చంద్ర గ్రహణం సందర్భంగా ఆలయం మూస్తున్నట్లు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, వేదపండితులు రవిశంకర్ అవధానిలు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ రాహుగ్రస్త చంద్ర గ్రహణం సందర్భంగా 28వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని మూసి 29వ తేదీ ఉదయం 6 గంటలకు ఆలయ శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాల అనంతరం భక్తులకు యధావిధిగా దర్శనం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని అన్నారు.

## మహిళా ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం



**కల్లూర్ మేజర్ న్యూస్:** కర్నూలు నందలి స్థానిక బి క్యాంపులో గల యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ కమిటీ సభ్యులు అందరూ కలిసికట్టుగా శ్రమించి మహిళా ఐక్య వేదికను మరింత బలోపేతం చేయాలని ఆమె ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సభ్యులను కోరారు. కర్నూలు జిల్లా మరియు నంద్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో మహిళా ఐక్య వేదిక కమిటీ నిర్మాణాలు చేపట్టాలని, ఆమె కమిటీ సభ్యులకు తెలిపారు. మహిళలు ఆత్మగౌరవం, హక్కులకై నిరంతరం పోరాడాల్సిన పరిస్థితి ప్రస్తుత సమాజంలో ఉందని ఆమె అన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, హత్యలకు, దాడులకు, వ్యతిరేకంగా మహిళలంతా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె మహిళా ఐక్య వేదిక కార్యవర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ, ముడియం సునీత, కటికె భాను, ఈరమ్మ, ఏలీశమ్మ, ఆకుతోట పద్మావతి, సరోజ, హుసేన్ బి, ప్రభావతి, దస్తగిరమ్మ, ఖాసింబీ, వెంకట లక్ష్మేశ్వరి వరలక్ష్మి, షేకున్ బి, ఈశ్వరమ్మ , షేక్ భాను, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ నిధుల దారి మళ్లింపు సరికాదు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సమావేశంలో తిరుపతి నగరాభివృద్ధికి దేవస్థానం ఆదాయం నుంచి ఒక శాతం నిధులు కేటాయించాలని తీసుకున్న నిర్ణయం ధర్మ విరుద్ధమని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర నాయకుడు సయ్యద్ ముక్తార్‌బాషా అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఒక ధార్మిక కేంద్రం అన్న విషయం మరిచిపోతున్నారని తిరుపతి నగరాభివృద్ధి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే తప్ప దేవస్థానానికి సంబంధించినది కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి టీటీడీ నిధుల దారి మళ్ళింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ముక్తార్‌బాషా డిమాండ్ చేశారు.

## జిపిఎస్‌ను తక్షణమే రద్దు చేయాలి

**గడివేముల, మేజర్‌న్యూస్ :** సామాజిక భద్రత లేని సిపిఎస్, జిపిఎస్‌లను తక్షణమే రద్దు చేయాలని ఏపీటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగరి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 29న విజయవాడలో జరుగనున్న రాష్ట్ర స్థాయి ధర్మా కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నగరి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు 57 ప్రకారం 2004 కంటే ముందు నోటిఫికేషన్‌తో నియామకమైన 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు, పోలీసులకు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రతి నెల 1వ తేదీలోగా ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్లు చెల్లిచాలని అన్నారు. ప్రాధమిక విద్య నాశనం అవ్వడానికి కారణమైన జివో నెంబరు 117ను రద్దు చేయాలని ఉద్యోగులకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులను డిఎస్సీ నిర్వహించి తక్షణమే భర్తీ చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల అంతర్ జిల్లాల బదిలీలు చేపట్టాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు, పదోన్నతలు చేపట్టాలని, సమగ్ర శిక్షలో పని చేస్తున్న సిబ్బందికి మూడు నెలల నుంచి జీతాలు చెల్లించడం లేదని తక్షణమే వారికి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 29వ తేదీన విజయవాడలోని చౌక్‌లో ఏపీటిఎఫ్ చేపడుతున్న రాష్ట్ర స్థాయి ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీటిఎఫ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్‌లో యువకులను ప్రోత్సహించాలి

### – జాయింట్ కలెక్టర్



రెడ్‌క్రాస్ జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రెడ్ క్రాస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అందులో వాలంటీర్లుగా నమోదు చేసుకోవాలని జిల్లా యువతకు, స్వచ్ఛంద సంస్థలకు జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాల్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జూనియర్ యూత్ రెడ్‌క్రాస్ జిల్లాస్థాయి సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డీఆర్వో పుల్లయ్య, రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి, జిల్లా అధికారులు, జూనియర్ యూత్‌రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు డీఈఓ సుధాకర్‌రెడ్డి, జిల్లా వైద్యశాఖ ఆరోగ్యఅధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా కో ఆపరేటివ్ అధికారి, జిల్లా రెడ్‌క్రాస్ జనరల్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య, వివిధ కళాశాలలు, పాఠశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు, ప్రకాశం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జూనియర్ రెడ్‌క్రాస్ యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ చైర్మన్ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు, ఇంటర్ స్థాయి విద్యార్థులతో జూనియర్ రెడ్‌క్రాస్ కమ ఇటీలు ఏర్పాటు చేయాలని, డిగ్రీ కళాశాలల్లో, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఇతర యూత్ క్లబ్‌ల్లో యూత్ రెడ్‌క్రాస్ బృందాలను ఏర్పాటు చేయాలని వాటి ద్వారా విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి ఉపయోగపడే విధంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పలు విధాలుగా శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో కూడా మండల స్థాయి అధికారులతో ఏర్పాటు చేసుకోవాలని తద్వారా మారుమూల ప్రాంత విద్యార్థులతో కూడా సేవా కార్యక్రమాలైన రక్తదానంపై అవగాహన, పచ్చదనం పరిశోధన పరిశుభ్రతపై అవగాహన తదితర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, అధికారులు అందరూ కూడా రెడ్‌క్రాస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని వాలంటీర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

## రజక ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలి



ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలని పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏపీ రజక ఎస్సీ సాధన సభ్యులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో ఏపీ రజక సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంజిబాబు సార థ్యంలో ఈనెల 26వ తేదీన గుంటూరులో జరిగే రజక ఆత్మగౌరవ మహాసభకు సంపూర్ణ మద్దతు తెలపాలని కోరుతూ పట్టణంలోని రెవెన్యూ నిశాంతి భవన్‌లో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు నందవరం శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి నాగరాజులు మాట్లాడుతూ మహాసభకు నంద్యాల జిల్లా నుంచి వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రజక జాతి సంక్షేమం కోసం, హక్కుల కోసం, రజకుల ఆత్మగౌరవం కోసమే ఈ మహాసభ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ కూడా కేవలం రజక కుల ఓట్లను ఓటుబ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని రజకుల అభివృద్ధి, సంక్షేమం ఏమాత్రం పట్టలేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజకులపై దాడులు జరిగితే రక్షణ కోసం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలన్నారు. చట్టసభల్లో రజకులకు 5శాతం రాజకీయ రిజర్వేషన్లను అమలు చేయాలని, రజక కార్పొరేషన్‌లో జిల్లాకు కోటి రూపాయల చొప్పున మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను ఎన్నికల మేనిఫెస్టోలో రూపొందించాలని లేని పక్షంలో మాకు ఏ పార్టీ మద్దతు ఇస్తే ఆ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా రజకులు సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మధు, శ్రీనివాసులు, హనుఏమం, శ్రీనివాసులు, కిరణ్‌కుమార్, రత్నమయ్య, లక్ష్మీదేవి, మద్దిలేటి, రాము, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటీ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనలు పాటించని ట్రినిటీ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఆర్‌వీపీఎస్ జిల్లా అధ్యక్షుడు పాలకొమ్ము అశోక్ కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాశాఖ అధికాఇ రంగారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నగరంలోని ట్రినిటిస్కూల్ భవనానికి పగుళ్లు వచ్చాయమన్నారు. ఏ మాత్రం ఫైర్ సేఫ్టీ లేని బిల్డింగ్‌లో పాఠశాల నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులకు జరగరానిది జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ పాఠశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి నాయకులు వసంత్‌కుమార్, విజయ్ పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి

### – విద్యుత్ సమస్యను పరిష్కరించాలంటూ ధర్నా

### – లేకపోతే ఆత్మహత్యలే శరణ్యం



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు, రైతులు

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో విద్యుత్ కోతల సమస్యలు పరిష్కరించాలంటూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేపట్టడం జరిగింది. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ సబ్‌స్టేషన్ ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వెంకటేశులు, రాముడు రైతులు హనుమంతు, వీరేష్, ఈరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ కోతల వల్ల పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. 9గంటల విద్యుత్‌ను సరఫరా చేయాల్సిన అధికారులు 7గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారన్నారు. అది కూడా ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఇలాగే కొనసాగితే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు బోరున విలపించారు. విద్యుత్ సమస్యను పరిష్కరించకపోతే పెద్దెత్తున ఆందోళన చేపడుతామన్నారు. అనంతరం డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని ఎడి, ఏఈకి అందజేయడం జరిగింది.

## దుర్గామాతను దర్శించుకుని,
# పూజలు నిర్వహించిన కాటసాని ఉమామహేశ్వరమ్మ



**కల్లూరు మేజర్ న్యూస్:** పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు అర్బన్ 19 వ వార్డ్ గణేష్ నగర్ లో ప్రతిష్ఠించి నవరాత్రులు పూజలందుకున్న దుర్గామాతను దర్శించుకుని,పూజలు నిర్వహించి, అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోలు గోపాల్ రెడ్డి,కర్నూలు జిల్లా డి.ఎ.ఎ.బి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి,వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 15న ఛలో విజయవాడ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 15న చలో విజయవాడ కార్యక్రమం చేపడుతున్నట్లు సీపీఎం పట్టణ కార్యదర్శి నరసింహ, తోటమద్దులు, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ గౌస్, లక్ష్మణ్, వెంకటలింగం, మాదాల శ్రీనివాసులు, వీరసేనలు చలో విజయవాడ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తూ, కార్మిక హక్కులను కాలరాస్తూ పెట్టుబడుదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఉద్యోగులకు, ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను నయా బానిసలుగా చేసే విధానాలను తీసుకుని వస్తుందని విద్యుత్ డిస్కంలను ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పి ప్రజలపైన మోయలేని భారాలను విధిస్తుందని, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం బీజేపీ విధానాలను తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజలపైన భారం వేయడమే పెట్టుకుందన్నారు. ఉద్యోగులకు, కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కేవలం నవరత్న పథకాల పేరుతో ప్రజలకు సేవ చేస్తున్నామని చెబుతూనే ప్రజల పైన చెత్తపన్ను, కుళాయి పన్ను, ఆస్తి పన్ను, విద్యుత్ చార్జీలను, నిత్యావసర వస్తువుల ధరలను పెంచుకుంటూ పోతున్నదన్నారు. నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు ఉద్యోగాలను భర్తీ చేయడం లేదని ప్రతి ఏటా మెగా డిఎస్సీని నిర్వహిస్తామన్న మాట తప్పడం జరిగిందన్నారు. బీజేపీ, వైసీపీ విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలను ప్రజల్లోకి తీసుకుని రావడం కోసం నవంబర్ 15న చలో విజయవాడ చేపట్టనుందన్నారు.



చలో విజయవాడ పోస్టర్‌ను విడుదల చేస్తున్న సీపీఎం పార్టీ నాయకులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

# బీడి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా
## – కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అన్నారు. బీడీ కార్మికుల ఇళ్ల సమస్యలపై బుధవారం నాయకులు, లబ్ధిదారులు ఎమ్మెల్యేను తన కార్యాలయంలో కలిశారు. గృహాలను కట్టుకోనివ్వకుండా అడ్డుకుంటునున వారిని నిలువరించి తమకు న్యాయం చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీలో కూడా మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికుల నాయకులు, లబ్ధిదారులు రాజశేఖర్, ఇక్బాల్‌హుసేన్, మహమ్మద్, షరీఫ్, అబ్దుల్‌దేశాయ్, అబ్దుల్‌నయీమ్, ఇలియాస్, నబిఅహ్మద్, అన్వర్, రియాజ్, రమణరావు, సతీష్, పాపన్న, వెంకటస్వామి, భారతి, ఫాతిమా, కమలబీ పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి డిగ్రీ కళాశాలలో నేడు జాబ్‌మేళా

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్:** బేతంచెర్ల పట్టణంలోని జ్ఞాన సరస్వతీ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రసిద్ధ ఫార్మా స్యూటికల్ కంపెనీ హెటిరోలో వివిధ స్థాయిలలో ఉద్యోగాలకు ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.రమేష్ తెలిపారు. 2020 నుంచి 2023 బిఎస్సీ (కెమిస్ట్రీ), బి.కామ్ కంప్యూటర్‌అప్లికేషన్లలో డిగ్రీ పూర్తి చేసిన వారు,కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్ట్ గా పీ.జి చేసినవారు, బి.ఫార్మసి, ఐ.టీ.ఐ ఫిల్టర్, డిప్లొమా మెకానికల్ చదివిన వారు ఈ ప్రాంగణ నియామకాలకు అర్హులని పేర్కొన్నారు. ఈ నియామకాలు పూర్తిగా ఆన్ లైన్ లో నిర్వహించి, వెంటనే నియామక పత్రాలు అందచేస్తామని ప్రాంగణ నియామకాల సమన్వయ కర్త ఎస్.యండి.సమీర్ తెలిపారు. కావున పట్టణంలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ జి.రమేష్ కోరారు.

# గంగమ్మ ఒడి చేరిన దుర్గమ్మ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలో కొలువుతీరిన దుర్గమ్మ గంగమ్మ ఒడిలోకి చేరింది. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నగరంలో వెలసిన దుర్గామాత విగ్రహాల నిమజ్జనం బుధవారం అత్యంత వైభవంగా సంకల్‌భాగ్‌లోని తుంగఘాట్ వద్ద నిమజ్జనం చేశారు. టీజీవీ కళాక్షేత్రం, గీతాప్రచార సంఘం ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశారు. నగరంలోని నేతాజీనగర్‌లో ఉన్న పరాశక్తి భక్త బృందం ఆధ్వర్యంలో 23ఏళ్ల నుంచి ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి మొదటి పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు సంకల్‌భాగ్ వద్ద ఏర్పాటు చేసిన వేదికపై రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, టీడీపీ కర్నూలు అసెంబ్లీ ఇన్‌చార్జి టీజీ భరత్, నగర మేయర్ బి.వై.రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, కె.జె.రెడ్డి, బి.వి.రెడ్డి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, మాత అమృతమయి, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ, టౌన్ డీఎస్పీ విజయ్‌శేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి నిమజ్జన కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు లేవని, చల్లని తల్లి దుర్గామాత దీవెనలతో వర్షాలు కురిసి నగరం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. 23ఏళ్లుగా నిర్విరామంగా అమ్మవారి దీవెనలతో దుర్గామాత నిమజ్జన కార్యక్రమాన్ని ఆనవాయితీగా కొనసాగి స్తున్నామన్నారు. మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ కుల,మతాలకు ప్రతీకగా జరుపుకునే పండుగలకు కర్నూలు నగరం ఎంతో ఆదర్శమన్నారు. టీజీ భరత్ మాట్లాడుతూ పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని టీజీబీ సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలతోపాటు దుర్గామాత విగ్రహాలను ప్రోత్సహిస్తున్నా మన్నారు. వచ్చే ఏడాది సైతం పర్యావరాణాన్ని పరిరక్షించేందుకు టీజీవీ సంస్థల ఆధ్వర్యంలో మట్టి దుర్గామాత విగ్రహాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. నిమజ్జన ఉత్సవంలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా డీఎస్పీలు విజయశేఖర్, సుధాకర్‌రెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

**డీజే సౌండ్‌లతో హోరెత్తిన నగర వీధులు:**
దుర్గామాత నిమజ్జనం సందర్భంగా డీజే సౌండ్‌లతో నగర వీధులు హోరెత్తాయి. డీజేలకు అనుగుణంగా యువకులు, మహిళలు, చిన్నారులు వేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. నగరంలో మొత్తం 93విగ్రహాలు ఏర్పాటు చేయగా, ప్రతి విగ్రహం ఎదుట డీజేలు ఏర్పాటు చేశారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు:**
నిమజ్జనం సందర్భంగా తుంగఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాతనగరం లోని లలితా పీఠం పీఠాధిపతి మేడా సుబ్రమణ్యం స్వామి ఆధ్వర్యంలో తుంగ హారతులు విశేషంగా ఆకట్టుకున్నాయి. టీజీబీ కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సంప్రదాయ నృత్యాలు పలువురికి ఆకర్షించాయి. అఖిల భారత కరివేన బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో వేదపండితులు నిర్వహించిన మంత్రోచ్ఛారణ సైతం వీక్షకులను ఆకట్టుకుంది.



ట్రాక్టర్ నడుపుతున్న టీజీ భరత్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం



నిమజ్జనంలో కలశలతో మహిళలు



గంగమ్మ చెంతకు చేరుతున్న దుర్గమ్మ



ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



తుంగ హారతి నిర్వహిస్తున్న దృశ్యం



నిమజ్జనానికి తరలివెళ్తున్న దుర్గామాత విగ్రహాలు



మహిళలతో సెల్ఫీలు దిగుతున్న నగర ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్



నిమజ్జన దృశ్యాలను సెల్‌ఫోన్‌లో బంధిస్తున్న యువతులు

సూర్య

గురువారం 26 అక్టోబరు 2023

# ఎగువ అహోబిలంలో వైభవంగా ప్రారంభమైన పవిత్రోత్సవాలు





**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధి లో బుధవారం పవిత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మఠం ప్రతినిధి సంపత్, ఓ ఎస్ డి శివప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, కమ్యూనికేషన్ అధికారి సేతురా మన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ఉత్సవాలలో ఉత్సవమూర్తులైన శ్రీ జ్వాల నరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను పవిత్రలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అర్చకుల వేదమంత్రాల నడుమ హెూమాల నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ఏడాది పొడవునా స్వామి వారికి జరిగిన పూజల్లో లోపాల నివారణార్థం ఈ పవిత్ర ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ పవిత్ర ఉత్సవాల్లో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. 24 నుండి ప్రారంభమైన ఉత్సవాలు 27 తో ముగుస్తా యని మఠం అధికారులు తెలిపారు. దిగువ అహెూబిలంలో 27న ప్రారంభమైన పవిత్ర ఉత్సవాలు నవంబర్ 1న ముగుస్తాయన్నారు.

# కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై నవంబర్ 8న విద్యాసంస్థల బంద్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

విభజన హామీలు అమలు చేయాలని, రాష్ట్ర అభివృద్ధి పట్ల బీజేపీ నేతలు నిర్లక్ష్యం చేస్తున్నారని కేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఆయా రాష్ట్రాలలో తమకు అనుకూలంగా వ్యతిరేకంగా ద్వంద వైఖరి అవలంభించడం జరుగుతున్నదని విశాఖస్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తామని చెబుతున్నారని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు రఫి, జిల్లా కార్యదర్శి రాంబాబులు, ఎస్‌ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నిరంజన్‌లు అన్నారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అనేక పోరాటాలు 32మంది విద్యార్థి యువజన ప్రాణ త్యాగాలతో ఏర్పాటు చేసుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దారుణమని, దీనికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కార్మికులు అనేక ఉద్యమాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని వచ్చే నవంబర్ 8వ తేదీన కార్మికులు చేస్తున్న నిరాహారదీక్షలు 1000 రోజులు జరుపుకుంటున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు ప్రత్యక్షంగా ఆందోళనలు పాల్గొనడంతో పాటు విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాయలసీమ జిల్లాల అభివృద్ధి కావాలంటే రాష్ట్ర విభజన నేపథ్యంలో ఇచ్చిన హామీమేరకు కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని దీని ద్వారానే రాయలసీమ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగాలు దొరుకుతాయని ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. 29న నంద్యాలలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో బాలాజీ, షాహిద్, రవి, ఆనంద్, తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నీటిని వృధా చేయొద్దని రైతులకు సూచన.. మాజీ ఎంపీ గంగుల



మాట్లాడుతున్న మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మన ప్రాంతంలో సాగునీటి సమస్య పెద్దగా కనపడుతోందని పంటలను సాగు చేసిన రైతులు ఆందోళనలో ఉన్నారని వారికి భరోసానివ్వాల్సిన బాధ్యత అధికారులదేనని మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఆళ్లగడ్డలో విలేకరులతోమాట్లాడుతూ సాగునీటి సమస్య బాగా కనపడుతోందని పంటలను సాగుచేసిన రైతులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. ముఖ్యంగా ఈ విషయంలో ఇంజనీరింగ్ అధికారులు శ్రమపడాలని రైతులకు నీటిని సర్దుబాటు చేసే విధంగా పనిచేయాలని ఆయన అన్నారు. కేసీ కెనాల్ ఈఎంసితో మాట్లాడానని సాగునీటి విషయంలో శ్రద్ధ తీసుకోవాలని వారిని కోరడం జరిగిందన్నారు వారు కూడా తాము శ్రద్ధగా ఇస్తామని తనతో చెప్పడం జరిగిందన్నారు ఆళ్లగడ్డ తాలూకాలో 16వ లాగు వరకు వంతులు వారీగా నీటిని ఇవ్వాలని తాను కోరుతున్నాం అన్న నీరు వృధా కాకుండా కింది వరకు నీరు ఇవ్వాలని అలాగే అధికారులకు రైతులు కూడా సహకరించాలని ఆయన సూచించారు. ఆందోళనలో ఉన్న రైతాంగాన్ని అధికారులే ఆదుకోవాలని వారే బాధ్యత వహించాలని గంగుల అన్నారు తెలుగు గంగా పంచాయతీరాజ్ అధికారులు శ్రద్ధ వహించాలన్నారు గతంలో కురిసిన వర్షాలతో చెరువులు నిండాయని ఆయన అన్నారు ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమన్వయంగా పనిచేసి శ్రద్ధవహించి రైతులకు నీరు అందించాలన్నారు. తూములను తెరవకూడదని తెరుడం వల్ల నీరు వృధా అవుతుందని ఆయన అధికారులకు సూచించారు. వేసవి వరకునీటిని పొదుపుగా వాడుకోవాలని అవసరం ఎంతైనా ఉందన్నారు. చెరువుల్లో నీరు ఉండడం వల్ల భూగర్భ జలాలు రీఛార్జ్ అవుతాయని ఆయన సూచించారు. రైతులకు చేతులు జోడించి చెబుతున్నాని నీటి విషయములో జాగ్రత్తగా ఉండాలని నీటిని వృధా చేయవద్దని సూచించారు.

# రైతాంగానికి తొమ్మిది గంటల విద్యుత్ ఇవ్వాలి

**విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ఎపి రైతు సంఘం ధర్నా..**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్ లో వ్యవసాయ బోర్లు బావులు, చెరువుల కింద సాగు చేసిన పంటలు వర్షభావ పరిస్థితుల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని దీన్ని దృష్టిలో ఉంచుకోని రైతాంగానికి తొమ్మిది గంటల వరకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలంటూ ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు పరమశ్. ఈడిగ తిక్కన్న. మరి కొందరు అన్నదాతలు బుధవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడించి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతాంగానికి కేవలం ఏడు గంటల విద్యుత్ సరఫరా చేయడం వల్ల బోర్లు బావులు కింద వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని వారు విమర్శించారు. అలాగే విద్యుత్ కోతలు లేకుండా తొమ్మిది గంటల వరకు విద్యుత్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ గోవిందుకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎపిరైతుసంఘం నాయకులు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించిన ఎపి రైతు సంఘం నాయకులు

# నిర్ధేశిత లక్ష్యాలను సాధించాలి

**– జిల్లా కలెక్టర్ జి.సృజన**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రీ సర్వేకు సంబంధించి మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు చేపట్టాలని లేకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జి.సృజన అన్ని మండలాల తహసీల్దార్లను, సర్వేయర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాం కార్యాలయం నుంచి రెవెన్యూ తదితర అంశాలపై తహసీల్దార్లు, సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సర్వే సిబ్బందిలో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వే పనులు అనుకున్నంత వేగవంతంగా చేయడం లేదన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో ఇచ్చి గడువు కంటే ఎక్కువ సమయం తీసుకుంటున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రౌండ్ ట్రూతింగ్ పనులకు సంబంధించి కర్నూలు రూరల్‌లోని కొంతలపాడు, పంచలింగాల గ్రామాలు, వెల్దుర్తి మండలంలోని నార్లపురం, ఆదోని మండలంలోని సంబగల్లు నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయడం లేదని పేర్కొన్నారు. జగన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో భాగంగా రెవెన్యూకు సంబంధించి 156రీ ఓపెన్‌లో ఉన్నాయన్నారు. కర్నూలు జిల్లాలో భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని అసైన్ చేయడానికి జిల్లా అసైన్‌మెంట్ రివ్యూ కమిటీ 3,245 మంది లబ్ధిదారులకు 4,116ఎకరాలు పంపిణీ చేయడానికి ఆమోదించడం జరిగందని, జిల్లా అసైన్‌మెంట్ రివ్యూ కమిటీ ద్వారా గుర్తించిన 3,425మంది లబ్ధిదారులకు సంబంధించి ప్రతి ఒక్క లబ్ధిదారుడిని 6స్టెప్ వాలిడేషన్ కింద వెరిఫై చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీ సర్వేయర్ మణికణ్ణన్, కేఆర్‌సీసీ డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టుకు సాగునీరు అందించి ప్రభుత్వం ఆదుకోవాలి

**– సాగునీరు లేక ఎండిపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి**

**– టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి డిమాండ్**



ఎండిన పంటలను పరిశీలిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి

**కౌతాళం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం రైతులకు ఎందుకు సక్రమంగా సాగునీరు అందించడం లేదని టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పొదలకుంట గ్రామం వద్ద తుంగభద్ర ఎల్‌ఎల్‌సీ సాగునీటి కాలువను చివరి ఆయకట్టుకు నీరు అందక ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇంత అన్యాయం జరుగుతుంటే అధికారులుగానీ, వైసీపీ ప్రభుత్వ నాయకులు గానీ ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. రైతులు చాలా ఖర్చులతో పెట్టుబడి పెట్టి పంట కోత కోసే సమయంలో నీరు లేకపోవడం వల్ల చాలా పంటలు ఎండిపోతుంటే వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే వరి రైతులకు ఎకారకు రూ.50 వేలు, మిరప రతులకు ఎకరాకు రూ.1.50 లక్షలు, పత్తి రైతులకు ఎకరాకు రూ.70 వేలు చొప్పున ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్పడేని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కొట్రేటష్‌గౌడ్, రమేష్‌గౌడ్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పుసుల్తాన్, టీఎన్‌ఎస్‌ఎఫ రాష్ట్ర కార్యదర్శి శివమూర్తి, శివప్పగౌడ్, డాక్టర రాజానంద్, పొదలకుంట సర్పంచ్ రంగస్వామి, హాల్వి ఉసేని తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**– జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి**

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించినా, మహిళల గౌరవానికి భంగం కలిగించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం నంద్యాల టూ టౌన్ పరిధిలోని సరస్వతినగర్, ప్రభుత్వాసుపత్రికి ప్రాంతాల్లో టూ టౌన్ పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా పట్టణంలోని సాయిబాబా నగర్‌కు చెందిన కోకిల అనంతయ్య, గోపాల్‌నగర్‌కు చెందిన కొమ్ము సుభాష్, గోస్పాడు మండలం ఎం.కృష్ణాపురం గ్రామానికి చెందిన మహేష్‌లు పబ్లిక్ రోడ్డులో అతిగా మద్యం సేవించి ఈలలు, కేకల వేస్తూ ప్రజలను, మహిళలను అసభ్య పదజాలంతో ధూషిస్తుండగా సిఐ ప్రభాకర్‌రెడ్డి వారిని అదుపులోకి తీసుకుని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుచగా సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రాంభూపాల్‌రెడ్డి కోకిల అనంతయ్య, మహేష్‌లకు 10 రోజుల జైలు శిక్ష, కొమ్ము సుభాష్‌కు చెందిన 4 రోజుల జైలు శిక్షను విధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ఎవరైనా సరే చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.